క్లుప్తంగా

ఘనంగా బోనాల పండుగ



బోనాలతో ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు

భైంసారూరల్: మండలంలోని ఖత్‌గాంలో శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. గ్రామస్తులు బోనాలు, అంబళ్లకుండలతో ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు వెళ్లారు. ప్రత్యేక పూజల అనంతరం అంబళ్లు, బోనాలను అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కుంటాల: కుంటాలలోని ఆదర్శ పాఠశాలలో ఈనెల 31లోగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీ ఈ సీ, హెచ్‌ఈసీ విభాగాల్లో ఒక్కో గ్రూప్ నందు 40 సీట్ల చొప్పున మొత్తం 160 ఖాళీలున్నాయని.. సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

తడిసిన ధాన్యం కొనాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

ఖానాపూర్: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డు చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై లింబాద్రి వెళ్లి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. రైతులు నరేశ్, రామకృష్ణ, ఎల్లయ్య, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

శిఖర పూజ



హోమంలో పాల్గొన్న భక్తులు

ముధోల్: మండల కేంద్రంలో శుక్రవారం రేణుక ఎల్లమ్మ జమదగ్ని ఆలయానికి శిఖర స్థాపన పూజలు నిర్వహించారు. ఆలయంలో వేదపండితులు శివచరణ్ ఆధ్వర్యంలో యజ్ఞ, కలశపూజలు జరిపించారు. గౌడ సంఘం సభ్యులు ఆకుల దేవేందర్‌గౌడ్, దత్తాత్రేయ గౌడ్, మురళిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్, అంజిగౌడ్, సాయిబాబాగౌడ్, కార్తిక్ గౌడ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

'ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి'

ఖానాపూర్: ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో ఇండియా కూటమి పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజావ్యతిరేక బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలని పేర్కొన్నారు. లింగన్న, స్వామి, శ్రీనివాస్, శంకర్ తదితరులు ఉన్నారు.

పండ్లు పంపిణీ

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డా.వేణుగోపాలకృష్ణ తన కూతురు సుహాసిని పుట్టినరోజును పురస్కరించుకుని శుక్రవారం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డయాలసిస్ విభాగంలో కూతురు సుహాసిని, కొడుకు వివేక్‌తో కలిసి పండ్లు అందించారు. డయాలసిస్ విభాగం సిబ్బంది సాయితేజ, వినోద్, రంజిత్, మౌనిక, స్రవంతి, ఆరోగ్యశ్రీ సిబ్బంది రాకేశ్, రంజిత్, అంజి, నితిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరుతున్న ఎల్లయ్య

నిర్మల్: మున్సిపల్ మాజీ చైర్మన్, సీనియర్ బీఆర్‌ఎస్ నేత రావుల ఎల్లయ్య శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మాజీ సర్పంచులు ఆశన్న, ఆమంద చందు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌ల జన్మదినం కావడంతో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆధ్వర్యంలో బర్త్‌డే వేడుక నిర్వహించారు. పీసీసీ నేత బెల్లయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, కొట్టె శేఖర్, రాజమహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం.. అవస్థలే సమస్తం

- ముధోల్‌లో శిథిలావస్థకు చేరిన భవనం
- పోటీపరీక్షల పుస్తకాల్లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులు
- సౌకర్యాలు కల్పించాలని వేడుకోలు



దెబ్బతిన్న కిటికీ



శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ భవనం

ముధోల్: మన అజ్ఞానం తొలగించి విజ్ఞానం ప్రసాదించేవి గ్రంథాలయాలు. పుస్తకాలు కొనలేని నిరుద్యోగ యువత ఈ జ్ఞానభండాగారానికి వచ్చి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతుంటారు.. చిన్నారులు, పెద్దలు న్యూస్‌పేపర్లు చదివి లోకజ్ఞానం పెంచుకుంటారు. కానీ ముధోల్ బస్టాండ్ సమీపంలో ఉన్న గ్రంథాలయంలో అసౌకర్యాలే దర్శనమిస్తున్నాయి. పోటీపరీక్షల పుస్తకాలు లేకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు మరుగుదొడ్లు, కూర్చొనేందుకు సరిపడ కుర్చీలు లేవని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం వస్తే అంతే సంగతులు..

గ్రంథాలయ భవనానికి కిటికీలు సరిగా లేకపోవడంతో ఏటా వర్షాకాలంలో పుస్తకాలు తడుస్తున్నాయి. పుస్తకాల భద్రతకు అవసరమైన బీరువాలు లేవు. కిటికీల పక్కనే పుస్తకాల స్టాండ్ ఉండటంతో వర్షానికి మొత్తం తడుస్తున్నాయి.

శిథిలావస్థలో భవనం..

ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు హయాంలో నిర్మించిన ఈ గ్రంథాలయ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఏటా వర్షాకాలంలో గ్రంథాలయంలోకి నీరు వస్తుంది. తలుపులు, పైకప్పు సరిగ్గా లేవు. మరుగుదొడ్లు లేక ఒంటికి రెంటికి ఇబ్బందులు పడుతున్నామని పాఠకులు పేర్కొంటున్నారు.



నిరుపయోగంగా పాతపుస్తకాలు

ఉన్నతాధికారులకు విన్నవిస్తాం

గ్రంథాలయం పరిస్థితులపై ఉన్నతాధికారులకు విన్నవిస్తాం. గ్రంథాలయంలోని సమస్యలు పరిష్కరించి పాఠకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తాం.

– శంకర్, ఇన్‌చార్జి లైబ్రేరియన్

ప్రస్తుతం గ్రంథాలయం ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకు తెరిచి ఉంచుతున్నారని.. సౌకర్యాలు కల్పించి రోజంతా తెరిస్తే తమకు మేలు జరుగుతుందని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. ఏళ్లుగా ఈ గ్రంథాలయానికి రెగ్యులర్ అధికారిని నియమించకుండా అవుట్ సోర్సింగ్ వారితోనే నెట్టుకొస్తున్నారని పాఠకులు ఆరోపిస్తున్నారు.

అరకొరగా పుస్తకాలు..

ఈ గ్రంథాలయంలో పోటీపరీక్షల పుస్తకాలు లేవి. ఇక్కడ మొత్తం 8,500 పుస్తకాలున్నప్పటికీ అందులో 3,500 పాతవి కావడంతో వాటిని పక్కన పెట్టేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పోటీ పరీక్షల పుస్తకాలను, చిన్నారులకు కథల పుస్తకాలను తెప్పించాలని పలువురు పాఠకులు కోరుతున్నారు.

వర్షాకాలంలో తడుసుడే



గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో కిటికీలు సరిగా లేవు. వర్షాకాలంలో తడుస్తూ ఇబ్బంది పడుతున్నాం. అధికారులు, పాలకులు మరమ్మతులు చేయించి సౌకర్యాలు కల్పించాలి.

– లక్ష్మణ్, ముధోల్

పుస్తకాలు ఉంచాలి



గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు, కథల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి. దీంతో నిరుద్యోగులు శిక్షణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. అధికారులు సమస్య పరిష్కరించాలి.

– సాయి, విఠోలి

సౌకర్యాలు కల్పించాలి

- అధికారులతో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్‌రూరల్: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాల వర్షాలు కురుస్తున్నందున కేంద్రాల్లో సరిపడ టార్పాలిన్లు ఉంచాలని ఆదేశించారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. అవసరమైతే తరలింపునకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాల్లో గన్నీ సంచుల కొరత లేకుండా చూడటంతోపాటు టెంట్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరిచేలా చూడాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో కేంద్రాలను పరిశీలించి రోజూ వారి రిపోర్టులను సమర్పించాలని.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, డీఎస్‌వో నందిత, సివిల్ సప్లైయిస్ డీఎం శ్రీకళ, డీసీవో నర్సయ్య, డీఆర్‌డీవో విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వాక్, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



నిర్మల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మసీదుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మణాచారి, అనిల్, విశాల్, హరీశ్, పూదరి హరికృష్ణ, రిజ్వాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు కట్కం దత్తాత్రి అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి సక్కును గెలిపించాలని కోరారు.

కుంటాల: బీఆర్‌ఎస్ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఓలా, వెంకూర్, సూర్యాపూర్, మెదన్‌పూర్ గ్రామాల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి సక్కు తరఫున ప్రచారం నిర్వహించారు. సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి పెంటవార్ దశరథ్, నరేశ్, గోకుల్, శివాజీ, భోజన్న, లక్ష్మణ్, సూర్యశేఖర్, రాజన్న, రాజు పాల్గొన్నారు.

ఖానాపూర్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కె.నారాయణరావు, రాథోడ్ రామునాయక్, టి.రాజగంగన్న, సుమన్, అబ్దుల్ ఖలీల్, సుమిత్, నజీర్, ప్రసాద్, రమేశ్‌గౌడ్, గంగేశ్వర్ తదితరులు ఉన్నారు.

అక్షయ తృతీయ వేడుకలు



కుంటాల: పెంచికల్‌పాడ్‌లో వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న స్వాధ్యాయ పరివార్ సభ్యులు

కుంటాల: అక్షయ తృతీయను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పెంచికల్‌పాడ్, అందాకూర్, కుంటాల గ్రామాల్లో స్వాధ్యాయ పరివార్ సభ్యులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా భూమిపూజ చేసి వర్షాలు కురువాలని మొక్కుకున్నారు. లక్ష్మీదేవి కటాక్షించాలని పలువురు బంగారం, రైతులు విత్తనాలు కొనుగోలు చేశారు. కుంటాల ప్రాచీన శ్రీకృష్ణ దేవాలయంలో చందనోత్సవం నిర్వహించారు.

తానూరు మండలంలో..

తానూరు: మండలంలోని సింగన్‌గాం, బోరిగాం, జరి(బి) గ్రామాల్లో యోగేశ్వర కృషి కేంద్రాల్లో సామూహిక పూజలు నిర్వహించారు. అంబలికుండలు నెత్తిన పెట్టుకుని పంట పొలాలకు వెళ్లారు. పాలేర్లను, రైతు కూలీలను పిలిచి అన్నదానం చేశారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేశారు.

బసవేశ్వరుడు.. గొప్ప అభ్యుదయవాది

- ఎమ్మెల్యే రామారావ్ పటేల్



విగ్రహం వద్ద ఎమ్మెల్యే రామారావ్ పటేల్, నేతలు

భైంసారూరల్: కులమతాలకు అతీతంగా సమాజ సేవ చేసిన గొప్ప అభ్యుదయవాది.. బసవేశ్వరుడని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాటోలి గ్రామంలో బసవేశ్వరస్వామి జయంతి నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై బస్వేశ్వరస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర స్వామి కుల, మత, లింగ వివక్షను వ్యతిరేకించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోలంకి భీంరావు, ముత్యంరెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తానూరు: మండలంలోని మొగ్లి, జౌలా(బి), ఎల్వి గ్రామాల్లో శుక్రవారం బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు, వై.చిన్నారెడ్డి, కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్



కుంటాలలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ అభ్యర్థి నగేశ్, పక్కన ఎమ్మెల్యే రామారావ్ పటేల్



లోకేశ్వరం: ప్రచారంలో ఎమ్మార్పీఎస్ నేతలు



ఖానాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నేతల ప్రచారం..

లోకేశ్వరం: దేశం అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణ మండపంలో ఆ పార్టీ మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. పంచగుడి నుంచి ముధోల్ డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, నాయకులు రమేశ్, నారాయణ్‌రెడ్డి, చిన్నరావు, మెండె శ్రీధర్, నల్ల రమేశ్, మంద భాస్కర్, గణేశ్, నరహరి, రవీందర్‌రావు, సతీశ్, రవిపాండే, శ్రీకాంత్‌గౌడ్, నారాయణ్, లింగన్న, సాయన్న, వెంకట్‌రెడ్డి విలాస్ ఉన్నారు.

కుంటాల: అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం కుంటాలలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి నగేశ్ మాట్లాడుతూ.. తననుగెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. లింబా(బి)కు చెందిన ఆదుముల్ల రవి ఆధ్వర్యంలో పలువురు బీజేపీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ అప్క గజ్జారాంయాదవ్, మాజీ ఎంపీపీ అరుణ రమణారావు, మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, ఎంపీటీసీలు కట్ట రవి, సుధాకర్, శేఖర్ రావు, పసుల నవీన్, అశోక్‌కుమార్, దిగంబర్ పటేల్, సోమ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలిన నాయకులు

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్ నుంచి మంచిర్యాల చౌరస్తా వరకు చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీకి మండలంలోని వివిధ గ్రామాల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, ముత్తన్న, రాజేశ్వర్, దశగౌడ్, రాజారెడ్డి, నర్సారెడ్డి, రంజిత్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ)లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. నూతుల భూపతిరెడ్డి, ఆకోజి కిషన్, అడ్వాల రమేశ్, గోవర్ధన్, జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ముధోల్ : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మోహన్‌రావుపాటిల్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. బీజేపీ పథకాలను వివరించి నగేశ్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాశ్‌పటేల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని సాయినగర్‌కు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మాలోత్ మంగీలాల్ శుక్రవారం ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బీజేపీలో చేరారు. దావూజీ, దేవీసింగ్, నానాక్‌సింగ్, తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల ప్రచారం

లోకేశ్వరం: మండలంలోని బామ్ని(కే)లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు తుకారాం ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బాలేరావు, ప్రవీణ్ ఉన్నారు.

ఖానాపూర్: ఆదిలాబాద్ ఎంపీగా నగేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టణంతోపాటు మండలంలోని ఎర్వచింతల్, బీర్నంది, పాతఎల్లాపూర్, గోసంపల్లె గ్రామాల్లో ప్రచారం చేశారు. మోదీ పాలనతోనే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బిక్కి మురళికృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఆనంద్, మనోజ్, తేజ, రాజేశ్, తదితరులున్నారు.

కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ పథకాలు

- మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న రాములునాయక్



లక్ష్మణచాంద: వద్యాల్‌తండాలో..



కుంటాల: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న విఠల్‌రెడ్డి

ఖానాపూర్: అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సత్తన్‌పల్లి, సేవ్యానాయక్‌తండాల్లో పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం తీసుకొచ్చిందన్నారు. స్థానిక సమస్యలను జిల్లా మంత్రి, సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌నాయక్, గోపినాయక్, సొదాని భూమన్నయాదవ్, దయానంద్, రమేశ్, సత్యనారాయణ, దుర్గభవాని, గంగారెడ్డి, రమాదేవి, జలజ, శారద, పరిమ, రాజన్న, ప్రభాకర్‌గౌడ్ తదితరులున్నారు.

కేంద్ర మాజీ మంత్రి ప్రచారం..

లోకేశ్వరం: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అభివృద్ధి జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి అన్నారు. మండలంలోని లక్ష్మీనగర్‌తండా, సేవాలాల్‌తండా, లోకేశ్వరం, రాయపూర్‌కాండ్లీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భైంసాలో జరిగిన కేటీఆర్ రోడ్‌షోలో అల్లర్లకు పాల్పడిన వ్యక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు కాదని ఆయన పేర్కొన్నారు. మండల కన్వీనర్ గడ్డం సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, నర్సన్న, రత్నాకర్‌రావు, అనిల్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: సుగుణను ఆదరించాలని మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి అన్నారు. మండలంలోని సోనాపూర్, అర్కాయితండాల్లో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాంనాయక్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. నర్సయ్య, సత్యపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, అబ్దుల్ హాదీ తదితరులు ఉన్నారు.

సోన్: మండలంలోని న్యూబొప్పారంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, పొట్టి శేఖర్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఖానాపూర్: కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు కాలనీల్లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు న్యాయవాదులు ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పరాంకుశం శ్రీనివాస్ కాళ్లు మొక్కుతూ ఓట్లు అభ్యర్థించారు. నిమ్మల రమేశ్, షబ్బీర్‌పాషా, కిశోర్‌నాయక్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే బలహీనవర్గాల అభివృద్ధి

భైంసాటౌన్: కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బి. నారాయణ్‌రావు పటేల్ కోరారు. పట్టణంలోని శాస్త్రినగర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా బుద్ధవిహారల్‌లో గౌతమబుద్ధుడి పూజలో పాల్గొన్నారు. కౌన్సిలర్ చందులాల్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు షహీద్, బ్లాక్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యంరెడ్డి, ఓంప్రకాశ్ లడ్డా, రమేశ్, రాజేశ్వర్ తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వద్యాల్‌తండాలో కాంగ్రెస్ నాయకులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, నారాగౌడ్, నరేశ్‌రెడ్డి, శ్రీనివాస్, పోతారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

కుంటాల: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భరోసానిచ్చారు. మండలంలోని లింబా(కె), లింబా(బి), మెదన్‌పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లింబా(బి)లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, భోజారాం పటేల్, సవ్వి అశోక్‌రెడ్డి, కొత్తపల్లి బుచ్చన్న, వెంకటేశ్, మల్లేశ్, గజ్జారాం పాల్గొన్నారు.

'కేటీఆర్‌పై దాడి హేయమైన చర్య'

ఖానాపూర్: భైంసాలో గురువారం రోడ్‌షోలో కేటీఆర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా కేటీఆర్‌పై దాడి చేయించారన్నారు. సమావేశంలో రామునాయక్, నారాయణరావు, రాజగంగన్న, కొప్పుల నరేశ్, ఖలీల్, గజేందర్, ప్రదీప్, రాజు, బీసీ రాజన్న, సుమన్, ఇందిర తదితరులున్నారు.

భైంసాటౌన్: ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు వస్తున్న ఆ దరణను చూసి ఓర్వలేకనే కొందరు దాడులకు పాల్పడుతున్నారని ముధోల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలో విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూ.. భైంసా రోడ్‌షోలో కేటీఆర్‌పై దాడిని ఖండిస్తున్నామని పే ర్కొన్నారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఆయనపై ఉల్లిగడ్డలు, రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కొందరు హనుమాన్ స్వాములను ఉసిగొల్పి దాడులకు పాల్పడేలా చేశారని ఆరోపించారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో విలాస్ గాదేవార్, డా కిరణ్ కొమ్రేవార్, పి.రమాదేవి, లోలం శ్యాంసుందర్ ఉన్నారు.